క్లుప్తంగా

స్వచ్ఛత.. సర్వే



గీసుకొండ : మండలంలోని కొనాయమాకుల లో స్వచ్ఛభారత్ గ్రామీణ ఫేస్–2 సర్వేను మంగళవారం నిర్వహించారు. గ్రామంలో చేపట్టిన స్వచ్ఛత పనులు, వాస్తవ పరిస్థితులను తెలుసుకుని భౌగోళిక మ్యాప్‌ను రూపొందించారు. జెడ్పీటీసీ పోలీసు ధర్మారావు, ఎంపీడీఓ వీరేశం, ఎంపీఓ ఆడెపు ప్రభాకర్, పాక శ్రీనివాస్, స్వచ్ఛభారత్ కన్సల్‌టెంట్ శ్రీనివాసరావు, సర్పంచ్‌లు డోలె రాధాబాయి, గోనె మల్లారెడ్డి, చిన్ని పాల్గొన్నారు.

బ్రిడ్జికి పొంచి ఉన్న ముప్పు



వర్ధన్నపేట : వర్ధన్నపేట శివారులోని వరంగల్–ఖమ్మం జాతీయ రహదారిపై ఉన్న సంగెపు వాగు బ్రిడ్జి కింద వరదలతో ఏర్పడ్డ ఇసుక మేటలపై ఇసుక అక్రమ రవాణాదారుల కన్ను పడింది. కాగా బ్రిడ్జి పిల్లర్ల చుట్టూ ఉన్న ఇసుకను తోడేస్తున్నారు. దీంతో పిల్లర్లకు ఉన్న బేస్‌మెంట్ తేలి ప్రమాదం పొంచి ఉందని పలువురు ఆందోళన చెందుతున్నారు. ఇంతా జరుగుతున్నా సంబంధిత శాఖల అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుకను తోడకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

స్వయం పాలన దినోత్సవం



గీసుకొండ : మండలంలోని మనుగొండ యూపీఎస్‌లో మంగళవారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. హెచ్‌ఎంగా ఎం.నితిన్, డీఈఓగా ఎస్.ఉషశ్రీ, ఎంఈఓగా జి.జ్యోత్స్న, పలువురు టీచర్లుగా వ్యవహరించారు. హెచ్‌ఎం దయాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభినందనలు



చెన్నారావుపేట : మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థిని మన్నెం స్రవంతి నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌నకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మీ తెలిపారు. ఈ మేరకు మంగళవారం పాఠశాల ఆవరణలో విద్యార్థినిని పలువురు అభినందించారు. ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

కలెక్టర్‌ను కలిసిన చైర్‌పర్సన్



నర్సంపేట : వరంగల్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రావిణ్యను నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్, కమిషనర్ వెంకటస్వామి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్సైని కలిసిన ఆటో యూనియన్ నాయకులు



సంగెం : నూతన ఎస్సై భరత్‌ను సంగెం మండల ఆటోయూనియన్ అండ్ టాటా మ్యాజిక్ యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం ఎస్సై భరత్‌కు శాలువా కప్పి పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సురేందర్, దామోదర్ తదితరులు ఉన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సంపత్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కట్టయ్య, నాయకులు లక్ష్మారెడ్డి, ఎల్లయ్య, రమేష్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

వరంగల్ (పర్వతగిరి) : తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశ పరీక్ష కోసం అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సమ్మయ్య మంగళవారం తెలిపారు. ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడువును ఈనెల 16వ తేదీ వరకు పొడిగించినట్లు చెప్పారు. దరఖాస్తు చేసుకోవడానికి విద్యార్థులు టీఎస్‌డబ్ల్యూఆర్‌ఐఈఎస్ వెబ్‌సైట్‌లో సంప్రదించాలని సూచించారు.

పంటలకు సమృద్ధిగా నీరందిస్తాం

- నీటి వృథాను రైతులు అరికట్టాలి
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



నర్సంపేట: సమీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, పక్కన అధికారులు, ప్రజాప్రతినిధులు

నర్సంపేట : నర్సంపేట నియోజకవర్గంలోని రైతులు సాగు చేసిన పంటలకు సమృద్ధిగా నీరందిస్తామని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాగునీటి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో పంటలకు సరిపోయేంతగా నీరందిస్తామని తెలిపారు. నీరు ఉంది కదా అని రైతులు వృథా చేసుకోవద్దని సూచించారు. పంట పొలాలకు పొదుపుగా వాడుకుంటూ చివరి ఆయకట్టు రైతులకు అందే విధంగా సమన్వయం చేసుకోవాలన్నారు. రంగాయ చెరువు, పాకాల, ఎస్సారెస్పీ, డీబీఎం 38, 40, 48ల ద్వారా నీరు పుష్కలంగా ఉందని తెలిపారు. సమావేశంలో ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఇరిగేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే కేసీఆర్ ధ్యేయం

చెన్నారావుపేట : గ్రామాల అభివృద్ధే సీఎం కేసీఆర్ ధ్యేయమని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన హెల్త్ సబ్ సెంటర్‌ను మంగళవారం ప్రారంభించారు. అలాగే రూ. 6.50 కోట్లతో చెన్నారావుపేట నుంచి ఉప్పరపల్లి వరకు నూతనంగా నిర్మించనున్న బీటీ అండ్ సీసీ రోడ్ల నిర్మాణ పనులు, మండల కేంద్రంలో రూ.కోటి 50 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆశాజ్యోతి మండల సమాఖ్య కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన మహిళలకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న బహుమతులు అందజేశారు. ఆయా కార్యక్రమాలలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు బీఆర్‌ఎస్ కృషి

నెక్కొండ : మహిళా సాధికారతకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇటీవల నిర్వహించిన డివిజన్ స్థాయి మహిళ క్రీడోత్సవాల్లో గెలుపొందిన మహిళలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించారు. అనంతరం రూ.12 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, జెడ్పీటీసీ లావుడ్యా సరోజన హరికిషన్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



ఉచిత కుట్టు శిక్షణ ముగింపు సమావేశంలో మహిళలతో ఎంపీపీ, జెడ్పీటీసీ బృందం

రాయపర్తి : రాష్ట్ర ప్రభుత్వం అందించే అవకాశాలను వినియోగించుకొని మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, స్త్రీనిధి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ముగింపు సమావేశాన్ని రాయపర్తి, పెర్కవేడు గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత కుట్టు మిషన్ శిక్షణను అందిస్తున్న సీఎం కేసీఆర్, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఎం భవానీ, సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీ ఐత రాంచందర్, మార్కెట్ డైరెక్టర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, ఏపీఎం అశోక్ గౌడ్, సీసీలు, సీఏలు పాల్గొన్నారు. పెర్కవేడులో సర్పంచ్ చిన్నాల తారశ్రీరాజబాబు, సీసీ దేవేంద్ర, సీఏలు పాల్గొన్నారు.

సిరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో..

రాయపర్తి మండలకేంద్రంలో సిరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చీరెలకు కలర్ వేసే శిక్షణ శిబిరంలో భాగంగా టై అండ్ డైలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 30రోజుల శిక్షణ అనంతరం మహిళలకు సర్టిఫికెట్లను అందించారు.

'హాల్‌టికెట్ పేరుతో ఇబ్బంది'

చెన్నారావుపేట : ఫీజులు చెల్లించడం లేదని హాల్‌టికెట్లు ఇవ్వకుండా కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. ఈ మేరకు ఏఐఎఫ్‌డీఎస్ విద్యార్థి సమాఖ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా నేటినుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్నాయని అన్నారు. ప్రైవేట్ కళాశాలల యజమాన్యాలు ఫీజులు చెల్లిస్తేనే హాల్ టికెట్‌లు ఇస్తామని బెదిరించడం సరికాదన్నారు. అలాంటి యజమాన్యాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరీక్ష సెంటర్‌లలో విద్యార్థులకు వసతులు కల్పించాలని పేర్కొన్నారు.

అనాథ కళాకారుడికి అండగా ఉంటా..

గేయ రచయిత మిట్టపల్లి సురేందర్



దుగ్గొండి : చిన్నవయసు నుంచే తెలంగాణ ఉద్యమంలో తన గళాన్ని వినిపించిన అనాథ కళాకారుడికి అండగా ఉంటానని గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ అన్నారు. మండలంలోని నాచినపల్లిలో చిన్నతనంలోనే అమ్మ నాన్నలను కోల్పోయి అనాథగా జీవనం సాగిస్తున్న గాయకుడు మురారి అనిల్ ఇంటికి ఆయన మంగళవారం వచ్చారు. నెల రోజుల క్రితం వివాహం చేసుకున్న అనిల్ దంపతులకు నూతన వస్త్రాలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఏ దిక్కు లేక పెద్దమ్మ ఇంట్లో ఆశ్రయం పొందిన అనిల్‌కు తాను అండగా ఉంటానన్నారు. ఉద్యమంలో అనిల్ పాత్రను కొనియాడారు. ఆయన వెంట తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు నెల్లుట్ల సుమన్, యోచన, పడిదం రాజేందర్, గ్రామస్తులు ఓరుగంటి అశోక్, పుట్టపాక రాజేందర్, భాస్కర్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దుర్గమ్మతల్లి పండుగ



నెక్కొండ: దుర్గమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేస్తున్న దొంతి మాధవరెడ్డి

నెక్కొండ : మండలంలోని చిన్నకొర్పోల్ శివారు చెరువుముందు తండాలో ప్రజలు దుర్గమ్మ పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, లావుడ్యా తిరుమల్, ఈదునూరి సాయికృష్ణ, శ్రీనివాస్, చెన్న కేశవులు, మాదాటి శ్రీను, హరిలాల్, శ్రీనివాస్, యాకయ్య, చంద్రమౌళి, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎల్లమ్మ బోనాలు



చెన్నారావుపేట: బోనాలతో వెళ్తున్న మహిళలు

చెన్నారావుపేట : మండలంలోని లింగాపురంలో మంగళవారం ఎల్లమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామ శివారులోని ఎల్లమ్మ దేవాలయానికి బోనాలతో మహిళలు తరలివెళ్లారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తప్పెట రమేష్, రాజబోయిన దూడయ్య, మంచిక కుమారస్వామి, గోపతి ఎల్లయ్య, బూసనబోయిన ఐలయ్య, లక్ష్మణ్, కుమారస్వామి, తదితరులు ఉన్నారు.

సంప్రదాయాలను కాపాడుకోవాలి

వర్ధన్నపేట : సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకుని భావితరాలకు తెలియజేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. మంగళవారం మండలంలోని నల్లబెల్లిలో జెడ్పీటీసీ మార్గం భిక్షపతి నివాసంలో ఏర్పాటు చేసిన ఎల్లమ్మ పట్నాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంకులో మరమ్మతులు

సంగెం : మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకులో మరమ్మతులు ఉన్నందున అత్యవసర సేవలు మాత్రమే అందించబడుతాయని మేనేజర్ యాకర అనిల్ ఒక ప్రకటనలో తెలిపారు. పాస్‌బుక్ ప్రింటింగ్ వంటి ఇతర సేవలను కొన్ని రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు తెలిపారు. డబ్బులు జమ చేయడం, తీసుకోవడం, ట్రాన్స్‌ఫర్ చేయడం వంటి సేవలు అందిస్తామన్నారు. ఖాతాదారులు గమనించి సహకరించాలని కోరారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



డీపీఓకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

నర్సంపేట : గ్రామ పంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని భారత కార్మిక సంఘాల సమైఖ్య డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు కోరారు. ఈ మేరకు ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయంలో డీపీఓ నాగరాజుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందికి జీఓ నం 60ని వర్తింప జేయాలన్నారు. గ్రామ పంచాయతీ వర్కర్స్‌పై ప్రభుత్వం సవతితల్లి ప్రేమ చూపిస్తోందన్నారు. సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతో పాటు సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జవహర్‌లాల్, రాజేందర్, పాణి, మోహన్, మనోహర్‌చారి, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



రాయపర్తి : మండలకేంద్రానికి చెందిన ఐత దినేష్ అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చి, ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీ ఐత రాంచందర్, పోగులకొండ వేణు, ఐత గడ్డం కుమార్ తదితరులు పాల్గొన్నారు.


తునికాకు కట్ట ధర పెంచాలి



ఎఫ్ఆర్వోకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

నర్సంపేట : యాభై ఆకుల తునికాకు కట్టకు రూ.5 ధర చెల్లించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తునికాకు కట్ట ధరలు పెంచాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మంగళవారం ఫారెస్ట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఎఫ్ఆర్వో రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అడవిలో చెట్టు, పుట్టలు తిరుగుతూ ఆకులు సేకరిస్తారని అన్నారు. సేకరించిన ఆకులకు ధరలు నిర్ణయించడంలో పాలకవర్గాలు పూర్తిగా విఫలం చెందుతున్నాయన్నారు. తునికాకుకు మార్కెట్‌లో మంచి ధరలు పలుకుతుందని, దీంతో ప్రజల వద్ద నుంచి కాంట్రాక్టర్లు తక్కువ ధరకు కొనుగోలు చేసి, ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారన్నారు. కూలీలకు ఇవ్వాల్సిన బోనస్‌ల విషయంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం బాధాకరమన్నారు. తునికాకు కూలీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుకూలీ సంఘం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శి కృష్ణ, తిరుపతి, సారంగపాణి, మల్లయ్య, భద్రాద్రి, సాంబన్న, వెంకన్న, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీలు



దుగ్గొండి : మండలంలోని మందపల్లి, శివాజినగర్ గ్రామాలలో అదనపు డీఆర్‌డీఓ వసుమతి మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మందపల్లిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను తనిఖీ చేశారు. కూలీలలో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పనికి తగిన వేతనం అందుతుందా.. పని ఎక్కువ చేస్తే ఎక్కువ వేతనం వస్తుందా.. అని అడిగి తెలుసుకున్నారు. శివాజినగర్‌లో గ్రామనర్సరీని పరిశీలించారు. వనసేవక్‌కు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణప్రసాద్, ఏపీఓ శ్రీనివాస్, సర్పంచ్‌లు మొగ్గం మహేందర్, లింగంపల్లి ఉమారవీందర్, పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్, వినోద్, ఫీల్డ్ అసిస్టెంట్లు రాణి, స్వర్ణ పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన

అడిషనల్ డీఎంహెచ్ఓ సుడార్‌సింగ్



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సుదార్‌సింగ్

ఖానాపురం : క్షయ నిర్మూలనకు ప్రతీ ఒక్కరు పాటుపడాలని అడిషనల్ డీఎంహెచ్‌ఓ, టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుడార్‌సింగ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో ఆరోగ్య మేళాలో భాగంగా క్షయవ్యాధి నిర్మూలనపై అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ధూమపానం, మద్యానికి దూరంగా ఉండాలన్నారు. టీబీ అంతానికి సామూహిక పోరాటం చాలా అవసరమన్నారు. రెండు వారాలకు మించి ఎడతెరపి లేకుండా దగ్గు, సాయంత్రం పూట జ్వరం రావడం, ఆకలి తగ్గడం, ఛాతిలో నొప్పి, బరువు తగ్గడం, ఉమ్మిలో రక్తం పడటం వంటివి క్షయ(టీబీ) లక్షణాలన్నారు. టీబీ లక్షణాలు కనిపిస్తే వెంటనే స్థానిక పీహెచ్‌సీలను సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్షయ వ్యాధి గుర్తించబడిన నాటి నుంచి ఆరు నెలలు ఉచితంగా మందులు అందించనున్నట్లు తెలిపారు. దీంతో ఆరు నెలల పాటు నెలకు రూ.500 పౌష్టికాహారం కోసం సాయం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భూపేష్, టీబీ సూపర్‌వైజర్ అశోక్, ల్యాబ్ సూపర్‌వైజర్ శ్రీధర్, రంజిత్, ఏఎన్‌ఎం సునీత పాల్గొన్నారు.

సమన్వయంతో పార్టీ బలోపేతం



సమావేశంలో మాట్లాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి

ఖానాపురం : కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా పాల్పడ్డారనే ఉద్దేశంతో పార్టీ నుంచి బహిష్కరించిన బుధరావుపేట ఎంపీటీసీ బిక్కి లింగమ్మమురళీ, ధర్మరావుపేట ఎంపీటీసీ బల్గూరి విజాకర్‌రావుల సస్పెన్షన్‌ను ఎత్తివేశామన్నారు. ఉద్దేశపూర్వకంగా తప్పు చేయలేదని, రాజకీయ అవగాహన లోపంతో తప్పు జరిగినట్లు గుర్తించామని అన్నారు. ఈనెల 19న బుధరావుపేటలో చేపట్టే జోడో యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, భిక్షంరెడ్డి, ఉపేందర్, మధు, నర్సయ్యగౌడ్, అచ్యుతం, సాంబయ్య, నవీన్,లాల్‌సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

నిధులు విడుదల చేయాలని వినతి



ఖానాపురం : మంత్రి సత్యవతిరాథోడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



వర్ధన్నపేట: అరూరి రమేష్‌కు పూలబొకే అందజేస్తున్న స్వామిరాయుడు తదితరులు

ఖానాపురం : మండలంలోని బుధరావుపేట మోడల్‌స్కూల్‌లో వంట గది, అంతర్గత రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరు చేయాలని బీఆర్‌ఎస్ నాయకుడు మౌళాన, ఎస్‌ఎంసీ చైర్మన్ సింగు సుధాకర్ కోరారు. ఈ మేరకు మహబూబాబాద్‌లోని మంత్రి కార్యాలయంలో మంగళవారం మంత్రి సత్యవతి రాథోడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంటగదితో పాటు సీసీ రోడ్డు నిర్మాణానికి సుమారుగా రూ.10లక్షలు అవసరం ఉంటుందని తెలిపారు. సోమారపు రాజశేఖర్, నేలమారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అరూరి రమేష్‌కు కృతజ్ఞతలు

వర్ధన్నపేట : నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే అరూరి రమేష్ నిత్య కృషీవలుడుగా పని చేస్తున్నాడని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కమ్మగోని స్వామిరాయుడు, ఎంపీపీ అన్నమనేని అప్పారావు, ఇల్లంద సర్పంచ్ సుంకరి సాంబయ్య అన్నారు. ఇల్లందలోని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీలో అభివృద్ధి పనులకు గాను రూ.1.6 కోట్ల నిధులు మంజూరు చేయించినందుకు మంగళవారం అరూరి రమేష్ నివాసానికి వెళ్లి పూల బొకే అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇల్లంద సబ్ యార్డులో ఓపెన్ కవర్ షెడ్ నిర్మాణానికి రూ.1.13 కోట్లు, మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి రూ. 7లక్షలు, రాయపర్తి యార్డులో సీసీ నిర్మాణానికి రూ.40.5 లక్షలతో మొత్తం రూ.160.50 లక్షలు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంజూరు ఇవ్వడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ పనుల కోసం నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే అరూరి రమేష్, మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిలకు రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

కేసీఆర్‌పై విశ్వాసంతోనే చేరికలు



బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే ధర్మారెడ్డి

- కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లోకి వలసలు
- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

సంగెం : మండలంలోని పల్లారుగూడ, పోచమ్మ తండా గ్రామాలకు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. మంగళవారం రాత్రి హనుమకొండలోని చల్లా ధర్మారెడ్డి నివాసంలో మాజీ ఎంపీపీ కక్కెర్ల సదానందం ఆధ్వర్యంలో సుమారు వంద మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ధర్మారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై విశ్వాసంతోనే బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి తగిన గుర్తింపు ఇస్తామన్నారు. కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో ఉప సర్పంచ్ కోడూరి రఘు, నాయకులు గుర్రం గీత రాజిరెడ్డి, బొమ్మాల నర్సయ్య, ఇప్ప స్రవంతి, తీటి మోహన్, గుర్రం ధర్మారెడ్డితో పాటు పలువురు యూత్ నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సారంగపాణి, జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ కక్కెర్ల కుమారస్వామి, ఎంపీటీసీ గుగులోత్ వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొన్న ప్రతీ వస్తువుకు రశీదు తప్పనిసరి

చెన్నారావుపేట : కొనుగోలు చేసిన ప్రతీ వస్తువుకు రశీదు తప్పని సరిగా తీసుకోవాలని జిల్లా మానవ హక్కుల కార్యదర్శి డాక్టర్ ఈగ సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్‌లో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వినియోగదారుడికి ఏ రకమైన నష్టం వాటిల్లిన పరిహారం పొందవచ్చని అన్నారు. తల్లి గర్భంలో ఉన్న శిశువు నుంచి శ్మశానం చేరే వరకు ప్రతి మనిషి నిత్యం జరిపే కార్యకలాపాలన్నీ వినియోగదారులకు సంబంధించినవే అని తెలిపారు. వస్తువుపై నష్టం వాటిల్లిన యజమానిపై కేసు వేసి పరిహారం పొందవచ్చన్నారు. ప్రతి పౌరుడు ప్రశ్నించే తత్వం కలిగి ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో హెచ్‌ఎం గోదాదేవి, ఉపాధ్యాయులు సరస్వతి, కవిత, రమ్య, తదితరులు ఉన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ రూరల్ :
9951602875 9553955722
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
పి.చంద్రశేఖర్ (A.C.O): 8074606274